

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాల కులస్తులు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మహాముత్తారం, అక్టోబర్ 3: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాల భవన్ నిర్మాణానికి 20 గుంటల స్థలం కేటాయించి, తక్షణ సాయం కింద రూ.10 లక్షలు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మాల కులస్తులు మంగళవారం మండలంలో పాలాభిషేకం చేశారు. ఇందుకోసం కృషి చేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పెద్దపల్లి, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మి బరాజ్‌కు తగ్గుతున్న వరద

మహదేవపూర్, అక్టోబర్ 3 : లక్ష్మి బరాజ్‌కు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతున్నది. సోమవారం ఇన్‌ఫ్లో 1,90,140 క్యూసెక్కులుండగా, మంగళవారం 1,01,530 క్యూ సెక్కులకు తగ్గింది. బరాజ్ గేట్లన్నీ ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు వదులుతున్నట్లు భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. బరాజ్ వద్ద ప్రస్తుత నీటి మట్టం 2.40 మీటర్లుగా ఉందని ఆయన తెలిపారు.

# ప్రజల ఆశీర్వాదమే కొండంత అండ

- సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధి
- ప్రజా సేవలో అలసట ఉండదు
- నిత్యం తోడుంటా.. అభివృద్ధిలో ముందుంటా..
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- టేకుమట్ల మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన
- రూ.5.51కోట్లతో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



గ్రామ పంచాయతీ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

టేకుమట్ల, అక్టోబర్ 3 : నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే తనకు కొండత అండ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలో ఉదయం ఏడు నుంచి రాత్రి వరకు సుడిగాలి పర్యటన చేశారు. పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో నిత్యం తోడుంటానని, గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముందుంటానన్నారు. ప్రజలకు సేవ చేస్తుంటే అలుపు అన్నదే రావడం లేదని, ఇది తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రకృతి పగపట్టి కరోనా రూపంలో రెండేళ్ల సమయం కోల్పోయామని, మళ్లీ అభివృద్ధి ఊపందుకునే సమయంలో వరదలు వచ్చి తీరని శోకం మిగిల్చాయన్నారు. జరిగిన నష్టం, జరగాల్సిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీంతో ఆయన కోట్లాది రూపాయల నిధులు ఇచ్చి ప్రజాభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని సూచించారన్నారు. రికాం లేకుండా పనులు చేస్తున్నామని, త్వరగా పూర్తయ్యే సమయం లేనందున ఉదయం నుంచి రాత్రి వరకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ భరోసాగా మారిందన్నారు. వాగవతలి గ్రామాల్లో ఉదయం ప్రారంభమైన ఎమ్మెల్యే పర్యటన కొనసాగిందిలా.. మొదట మండలంలోని మందలోరిపల్లి, దుబ్యాలలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎంపేడులో రూ.37 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, గ్రంథాలయాన్ని ప్రారంభించారు. రూ.10 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.10 లక్షలు మంజూరు చేశారు. వెల్లంపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం, బండపల్లిలో రూ.5లక్షలు, కుందనపల్లిలో రూ.10లక్షలు, గుమ్మడవెల్లిలో రూ.30 లక్షలు, ఆరెపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే రాఘవరెడ్డిపేటలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభం, రూ. 20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో మహిళా సమైఖ్య భవనం, రూ.20 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వాగు ఇవతలి గ్రామాలైన సుబ్బక్కపల్లిలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. సోమనపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన జీపీ భవన నిర్మాణం ప్రారంభం, రూ.10లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడే భోజనం చేశారు. అంకుషాపూర్‌లో రూ. 45.40లక్షలతో అంతర్గత రోడ్లకు శంకుస్థాన చేశారు. మండలకేంద్రంలో నూతన బస్‌స్టాప్, మూత్రశాలలను ప్రారంభించారు. గ్రంథాలయ భవనం, రోడ్డు పనులకు శంకుస్థాపన, మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు. రామకృష్ణపూర్(టీ), ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రామకృష్ణపూర్(వి), ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావ్‌పల్లి, గర్మిళ్లపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేశ్, టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్‌గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కూర సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు రవి, తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కొలిపాక రాజయ్య, రవి, శ్రీను, మహేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్, కోమల, మధుర, అనిత, సుజాత, సరోత్తంరెడ్డి, రఘు, శోభారాణి, మహిపాల్‌రెడ్డి, రమ, రవీందర్, లత, రామారావు, విజయ. స్వామిరావు, వసంత, సంధ్య, వజ్ర సారయ్య, మొగిలి, శ్రీను, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు పట్టా ఇస్తున్న జడ్పీచైర్‌పర్సన్ నాగజ్యోతి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

# కేసీఆర్‌తోనే సమస్యల పరిష్కారం

- రాష్ట్ర ప్రభుత్వ కృషితో పెండింగ్ సమస్యల పరిష్కారం
- అర్హులందరికీ భూ పట్టాలు అందిస్తాం
- జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- రామచంద్రాపురంలో 200 మంది రైతులకు 2వేల ఎకరాల భూమికి పట్టాల పంపిణీ

ములుగు రూరల్, అక్టోబర్ 3 : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ కృషితో పెండింగ్ సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో రైతులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గ్రామంలోని రైతులకు పట్టాలు రాకపోకవడంతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతిరాథోడ్ ప్రత్యేక చొరవ తీసుకొని అధికారుల సహకారంతో రైతులకు పట్టాలు మంజూరు చేయించారన్నారు. 2వేల ఎకరాల భూమిని 200 మంది రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నప్పటికీ గత ప్రభుత్వాల వైఫల్యంతో ఇప్పటి వరకు పట్టాలు అందలేదని అన్నారు. కలెక్టర్ సహకారంతో సమస్యను పరిష్కరించి పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొదటి రోజు ముగ్గురు రైతులకు పట్టాలను అందించినట్లు తెలిపారు. మిగిలిన రైతులందరికీ త్వరలోనే అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, నాయబ్ తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో ఎక్బాల్‌హుస్సేన్, సర్పంచ్ హట్కర్ కల్పనా రూప్‌సింగ్, లబ్ధిదారులు నేరెళ్ల కృష్ణయ్య, కైత స్వరూపారాణి, ఇతర గ్రామాల సర్పంచులు పవణ్‌కుమార్, మంజూలా యాకూబ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నాగజ్యోతి

తాడ్వాయి మండలం నార్లాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు నాగజ్యోతి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు, గ్రామస్తులకు పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు గ్రామ గ్రామాన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎస్రం సుధీర్, ఆవుల నాగరాజు, రమేశ్, అనిల్, సంతోష్, అఖిల్, నాగరాజు, మామిడి రాజు, రాజు, శ్రావణ్, రాకేశ్, సతీశ్‌తో పాటు 20మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క శివరాజ్, ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్, ఊరట్టం సర్పంచ్ శ్రీధర్, సీనియర్ నాయకుడు సందుపట్ల చంటి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్‌లో అక్షయ్ ప్రతిభ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 3 : హైదరాబాద్‌లో అండర్– 11 రాష్ట్ర స్థాయి బాలుర డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానం పొందిన అక్షయ్‌ని హనుమకొండ జేఎన్‌ఎస్‌లో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అతడికి ప్రోత్సాహంగా రూ.10 వేల నగదు జేఎన్‌ఎస్ తరపున బైరి జగన్ షటిల్ క్రీడాకారుడు(ఎన్‌ఆర్‌ఐ) బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , గడ్డం కేశవ మూర్తి, తమ్మడపల్లి రాజు, పోరిక విజయ్‌కుమార్, కూరపాటి రమేశ్, కోచ్ ద్వారా అందజేశారు. హనుమకొండ జేఎన్‌ఎస్ ఇండోర్‌లో కూరపాటి రమేశ్ ద్వారా కోచింగ్ తీసుకున్న అక్షయ్ రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం పొందడం వరంగల్‌కు గర్వకారణమన్నారు.



జేఎన్‌ఎస్ ఇండోర్‌లో అక్షయ్‌ని సన్మానిస్తున్న బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

